# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

ఆదివారం 3 డిసెంబర్ 2023 | SUNDAY, DECEMBER 3, 2023 | KHAMMAM | పేజీలు PAGES : 8


## ఖమ్మం జిల్లా పరిధిలో..

| నియోజకవర్గం | పోలైన ఓట్లు | లెక్కింపు రౌండ్స్ |
|---|---|---|
| ఖమ్మం | 2,30,724 | 25 |
| సత్తుపల్లి | 2,12,549 | 20 |
| వైరా | 1,67,389 | 18 |
| మధిర | 1,94,615 | 19 |
| పాలేరు | 2,14,810 | 20 |

## భద్రాద్రి జిల్లా పరిధిలో..

| నియోజకవర్గం | పోలైన ఓట్లు | లెక్కింపు రౌండ్స్ |
|---|---|---|
| కొత్తగూడెం | 1,86,347 | 18 |
| భద్రాచలం | 1,17,447 | 12 |
| ఇల్లెందు | 1,76,840 | 17 |
| పినపాక | 1,58,978 | 17 |
| అశ్వారావుపేట | 1,35,501 | 13 |

- ఓట్ల లెక్కింపునకు ఉభయ జిల్లాల్లో ఏర్పాట్లు పూర్తి
- ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్న రాజకీయ పార్టీలు
- తొలివిడతలో భద్రాచలం, వైరా ఫలితాలు వెల్లడయ్యే అవకాశం
- సాయంత్రంలోపు పది నియోజకవర్గాల్లో లెక్కింపు ప్రక్రియ పూర్తి
- గెలిచిన అభ్యర్థులకు వెంటనే శాసనసభ్యులుగా ధ్రువపత్రాలు

# నేడు తేలనున్న అభ్యర్థుల భవితవ్యం




మరికొద్ది గంటల్లో ఉమ్మడి జిల్లాలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభంకానున్నది.. ఎమ్మెల్యే అభ్యర్థుల భవితవ్యం తేలనున్నది.. రోజుల తరబడి నెలకొన్న ఉత్కంఠకు తెరపడనున్నది.. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల పరిధిలో వేర్వేరుగా ఓట్ల లెక్కింపు జరుగనున్నది. ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ పరిధిలోని శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాల, కొత్తగూడెం, భద్రాచలం, పినపాక, ఇల్లెందు, అశ్వారావుపేట నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు పాల్వంచలోని అనుబోస్ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగనున్నది. ఉదయం 8 గంటలకు లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుంది. లెక్కింపునకు ప్రతి నియోజకవర్గానికి 14 టేబుళ్ల చొప్పున టేబుళ్లు ఏర్పాటయ్యాయి. ఖమ్మం రూరల్ పరిధిలోని ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని శనివారం సాయంత్రం ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్, సీపీ విష్ణు ఎస్ వారియర్ పరిశీలించారు. పాల్వంచ ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక ఆల, ఎస్పీ వినీత్ సందర్శించారు. ప్రక్రియపై అధికారులకు పలు సూచనలిచ్చారు.

*- ఖమ్మం, డిసెంబర్ 2 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

-మధ్య పేజీలో..

# అమ్మో అనేలా ఎలక్షన్ బెట్టింగ్

- ఎన్నికల ఫలితాలపై ఎడతెగని ఉత్కంఠ
- అభ్యర్థుల గెలుపు, మెజార్టీపై రూ.లక్షల్లో పందేలు
- చేతులు మారనున్న రూ.కోట్లు
- ఆంధ్రా ప్రాంతాల్లోనూ భారీగా జూదం

-మధ్య పేజీలో..




ఎక్కడ చూసినా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల మీదనే చర్చ.. ఏ ఇద్దరు కలిసినా.. ఎవరు గెలుస్తారు.. ఎవరు ఓడుతారు.. ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది.. ఏ పార్టీ పరాభవం ఎదుర్కోనున్నది.. అనే అంశాలపైనే సంభాషణ. ఎన్నికల ఫలితాలపై ప్రజల్లో ఉత్కంఠ నెలకొన్నది. పందెంరాయుళ్లు మాత్రం ఎన్నికల ఫలితాలనూ బెట్టింగ్‌కు వినియోగించుకుంటున్నారు. ఎవరికి ఎంత మెజార్టీ వస్తుంది.. ఏ నియోజకవర్గంలో ప్రజల తీర్పు ఎలా ఉండబోతుంది.. అన్న అంశాలపై ఉభయ జిల్లాల పరిధిలో భారీగా బెట్టింగ్ జరుగుతున్నది. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రా సరిహద్దు ప్రాంతాలైన జగ్గయ్యపేట, తిరువూరు, చింతలపూడి, జంగారెడ్డిగూడెం, గోపాలపురం వంటి ప్రాంతాల్లోనూ బెట్టింగ్ జరుగుతుండడం గమనార్హం.

– ఖమ్మం, డిసెంబర్ 2 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

మధ్య పేజీలో..

# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ ప్రమాణస్వీకారం చేస్తారు
- సంక్షేమ పాలన అందించడం ఆయనకే సాధ్యం
- ఖమ్మంలో గెలిచేది బీఆర్ఎస్సే
- విలేకరుల సమావేశంలో పువ్వాడ అజయ్‌కుమార్

8



మాట్లాడుతున్న పువ్వాడ అజయ్‌కుమార్

# పాలేరు ఓటర్.. సో గ్రేట్!

## నియోజకవర్గంలో పోలింగ్‌శాతం 90.91

- నేలకొండపల్లి మండలంలో అత్యధికంగా 92.85 శాతం
- రేగులతండా పోలింగ్ కేంద్రంలో 174 ఓట్లకు 173 ఓట్లు పోల్
- మూడొంతుల కేంద్రాల్లో 85 శాతానికి కంటే ఎక్కువ ఓటింగ్ నమోదు..
- 'ప్రజాస్వామ్య' చైతన్యాన్ని చాటిన పాలేరు నియోజకవర్గ ఓటర్లు



నేలపట్లలో ఓటు వేసేందుకు వృద్ధుడిని మంచంపై తీసుకువస్తున్న బంధువులు(ఫైల్)